

నెల్లూర్ ప్రచారంలో వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న సునీతారెడ్డి కుమారుడు శ్రీనివాస్‌రెడ్డి



చిలిపిచెడ్: రాందాస్‌గూడలో ఇంటింటి ప్రచారం చేస్తున్న సర్పంచ్ యాదగిరి

# సునీతమ్మ విజయంతోనే అభివృద్ధి

- సునీతాలక్ష్మారెడ్డి కోడళ్లు కీర్తి రెడ్డి, రుత్విక్ రెడ్డి
- సునీతమ్మను ఆదరించండి: పెద్ద కుమారుడు శ్రీనివాస్‌రెడ్డి

కౌల్చారం/వెల్దుర్తి/చిలిపిచెడ్, నవంబర్ 20: బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి విజయంతోనే నర్సాపూర్ నియోజకవర్గంలో మరింత అభివృద్ధి సాధ్యమని సునీతారెడ్డి కోడళ్లు కీర్తి రెడ్డి, రుత్విక్ రెడ్డి అన్నారు. బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం వారు కౌల్చారం మండలంలోని పలు గ్రామాల్లో స్థానిక బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండలంలోని రాంపూర్, కిష్టాపూర్, సంగాయిపేట గ్రామాల్లో గత తొమ్మిదేండ్ల కాలంలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా సునీతారెడ్డికి అన్ని గ్రామాల్లో ఉన్న సమస్యలు తెలుసని, కారు గుర్తుకే ఓటు వేసి బీఆర్‌ఎస్ పార్టీని భారీ గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ మంజుల, జడ్పీటీసీ మేఘమాల, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గౌరీశంకర్, మండల యువత అధ్యక్షుడు కోనాపూర్ సంతోశ్‌రావు, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు గోదావరి, మానస, వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు జంగిటి పోచయ్య, గోవర్ధన్‌రెడ్డి, శ్రీకాంత్, నాగరాజు, కర్రె నారాయణ, సోమ నర్సింహులు, రవీందర్, ఆత్మ డైరెక్టర్ తుక్కాపూర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

☛ నిరంతరం ప్రజాసేవ చేస్తూ.. నిత్యం ప్రజల అందుబాటులో ఉండే అమ్మను (సునీతమ్మను) ఆదరించండి.. సేవ చేస్తుంది... అంటూ నర్సాపూర్ బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి పెద్ద కుమారుడు శ్రీనివాస్‌రెడ్డి సోమవారం వెల్దుర్తి మండల పరిధిలోని పలు గ్రామాల్లో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వెల్దుర్తి మండల పరిధిలోని హస్తాల్‌పూర్, నెల్లూర్, పెద్దాపూర్ గ్రామాల్లో స్థానిక నాయకులు పాండు, విష్ణు, వెంకట్‌గౌడ్, సత్యనారాయణగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రంగారెడ్డి, ప్రవీణ్, నర్సింలులతో కలిసి ఆయా గ్రామాల్లో పర్యటించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోని బీఆర్‌ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ, మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను వివరిస్తూ ప్రజలకు మేనిఫెస్టో పత్రాలను అందించి అవగాహన కల్పించారు. కారు గుర్తుకు ఓటు వేసి సునీతాలక్ష్మారెడ్డిని గెలిపించి, మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను గెలిపించడానికి కార్యకర్తలు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని కోరారు.



కౌల్చారం: రాంపూర్ ప్రచారంలో పాల్గొన్న సునీతారెడ్డి కోడళ్లు కీర్తి రెడ్డి, రుత్విక్ రెడ్డి

### రూ.400కే గ్యాస్ సిలిండర్

☛ మండలంలోని రాందాస్‌గూడలో సోమవారం బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టో గురించి వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అంకం యాదగిరి, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం మూడోసారి సీఎం కేసీఆర్ అధికారం చేపట్టాక రూ.400కే గ్యాస్ సిలిండర్ అందజేస్తామని గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. నర్సాపూర్ అభ్యర్థి సునీతారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు మధుసూదన్, బాబూరావు పాల్గొన్నారు.



శివ్వంపేట: గంగాయిపల్లిలో బీజేపీ కార్యకర్తలను బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న సింగాయపల్లి గోపి

## బీజేపీ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరికలు

శివ్వంపేట, నవంబర్ 20: మండలంలోని గంగాయిపల్లి గ్రామం నుంచి బీజేపీ బూత్ కార్యకర్తలు 15 మంది సోమవారం బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు సింగాయపల్లి గోపీ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని, గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ విస్తృత ప్రచారం చేయాలని కార్యకర్తలకు సూచించారు. క్షేత్రస్థాయిలో బీఆర్‌ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలను వివరించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు బాల్‌రెడ్డి, మండల యువత అధ్యక్షుడు పవన్‌కుమార్‌గుప్తా, నల్ల రవిగౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.



చిలిపిచెడ్: రాందాస్‌గూడ 2వ వార్డు సభ్యురాలు భూలక్ష్మీసత్యనారాయణను బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న నాయకులు

## కాంగ్రెస్ వార్డు సభ్యురాలు బీఆర్‌ఎస్‌లో చేరిక

చిలిపిచెడ్, నవంబర్ 20: బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి వెంకట్‌రెడ్డి, రాందాస్‌గూడ సర్పంచ్ యాదగిరి అన్నారు. చిలిపిచెడ్ మండలంలోని రాందాస్‌గూడ గ్రామానికి చెందిన రెండో వార్డు సభ్యురాలు భూలక్ష్మీసత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధి పనులను చూసి కారు గుర్తుకు ఓటు వేసి నర్సాపూర్‌లో బీఆర్‌ఎస్ జెండా ఎగరవేయాలన్నారు. మండలంలోని బీఆర్‌ఎస్ నాయకులు గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనుల గురించి ప్రజలకు తెలుపుతూ ప్రచారం చేయాలని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్, బాబురావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రామాయంపేట: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నవలలు చదువుతున్న విద్యార్థులు, అధ్యాపకులు

## సాంఘిక సంక్షేమ గురుకులంలో గ్రంథాలయ వారోత్సవాలు

రామాయంపేట, నవంబర్ 20: రామాయంపేట పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో గ్రంథాలయ వారోత్సవాలు జరుగుతున్నాయి. వారోత్సవాల్లో భాగంగా సోమవారం గురుకుల ప్రిన్సిపాల్ సరళాదేవి, అధ్యాపక బృందం, విద్యార్థులు గ్రంథాలయంలోని నవలలు, మహనీయుల పుస్తకాలు, ఆటలు, వివిధ రకాల నవలలను చదివారు. వారోత్సవాల్లో లైబ్రరీలో జాతీయ నాయకులకు సంబంధించి పుస్తకాలు 50, చిల్డ్రన్ మ్యాగ్జిన్లు 300, నవలలు 150, జనరల్ నాలెడ్జ్‌కు సంబంధించిన అన్ని రకాల పుస్తకాలను తీసుకువచ్చామని ప్రిన్సిపాల్ తెలిపారు. ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా జాతీయ నాయకులు, మహనీయుల వ్యాసాలు, ఉపన్యాస పోటీలను కూడా నిర్వహిస్తున్నామని, ప్రతిభ చాటిన విద్యార్థులకు చివరి రోజున బహుమతులను ప్రదానం చేస్తామని ప్రిన్సిపాల్ సరళాదేవి తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రజిని, లైబ్రేరియన్ దుర్గ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఏకే గంగాధర్‌రావు

# త్వరలో అసైన్డ్ భూములకు పట్టాలు

- వచ్చే బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో హక్కులు కల్పిస్తాం: బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గంగాధర్‌రావు

చిన్నశంకరంపేట, నవంబర్ 20: కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే.. వచ్చే బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో అసైన్డ్ భూములకు పట్టాలిచ్చి సర్వ హక్కులు కల్పిస్తారని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఏకే గంగాధర్‌రావు, మ్యాడం బాలకృష్ణ తెలిపారు. సోమవారం మండలంలోని వివిధ గ్రామాల్లో మెదక్ బీఆర్‌ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటికీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో వివరాలను ప్రజలకు వివరించారు. అనంతరం చిన్నశంకరంపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. రైతులకు 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్న బీఆర్‌ఎస్ పార్టీకే ఓటు వేస్తారో.. 3 గంటల కరెంటు ఇస్తామంటున్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తారో ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే రైతులకు కరెంటు కష్టాలు తప్పవన్నారు. అన్ని వర్గాల ప్రజలు బీఆర్‌ఎస్ పార్టీకి మద్దతు ఇస్తున్నారని, కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాయమాటలు విని ప్రజలు మోసపోవద్దని సూచించారు. మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. సమావేశంలో మండల రైతుబంధు అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రాజు, వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు పూలపల్లి యాదగిరి యాదవ్, ఎంపీటీసీ యాదగిరి సింగిల్‌విండో చైర్మన్ అంజిరెడ్డి, మాజీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, నాయకులు మైనంపల్లి రాధాకృష్ణరావు, రమేశ్‌రావు, సిద్దిరెడ్డి, హేమచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిర్లింగానికి ప్రత్యేక అభిషేకాలు

రామాయంపేట, నవంబర్ 20: రామాయంపేట పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప మాలధారులు జ్యోతిర్లింగానికి ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం కార్తికమాస పూజల్లో భాగంగా స్వాములు అయ్యప్ప ఆలయంలో వేద బ్రాహ్మణులతో జ్యోతిలింగానికి పాలతో అభిషేకాలు, పూజా కార్యక్రమాలను చేశారు. కార్యక్రమంలో స్వాములు రాజు, బొద్దుల స్వామి, సాగర్ తదితర అయ్యప్పస్వాములు, భక్తులు ఉన్నారు.



జ్యోతిర్లింగానికి ప్రత్యేక పూజలు చేస్తున్న అయ్యప్ప స్వాములు